రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షించిన

# జిల్లా కలెక్టర్, అధికారులు



ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న నారా చంద్రబాబునాయుడు



ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని వీక్షిస్తున్న జిల్లా అధికారులు

2లో

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 13 జూన్ 2024 పేజీలు 16

# టీజీ.భరత్ అను నేను..!

- కర్నూలు జిల్లా నుంచి ఒకే ఒక్కడికి ఛాన్స్
- జిల్లా నుంచి రాష్ట్ర మంత్రిగా టీజీ భరత్ ప్రమాణస్వీకారం
- పారిశ్రామికవేత్త నుంచి మంత్రిగా ప్రస్థానం
- టీజీ.భరత్‌కు మంత్రి పదవి దక్కడం పై సంబరాలు
- కర్నూలులో టీడీపీ శ్రేణుల కోలాహలం
- తండ్రి బాటలోనే తనయుడు భరత్



కర్నూలు ఎమ్మెల్యే టీజీ.భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు జిల్లా నుంచి పారిశ్రామికవేత్త, టీడీపీ యువ నాయకుడు టీజీ భరత్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం దక్కింది. జిల్లా నుంచి ఆయన ఒక్కడికే చంద్రబాబు కేబినెట్‌లో అవకాశం లభించింది. జిల్లా నుంచి గతంలో మంత్రిగా పనిచేసిన టీజీ వెంకటేష్ తనయుడు టీజీ భరత్‌కు పదవి దక్కింది. రాష్ట్ర మంత్రివర్గ కూర్పుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సుదీర్ఘ కరసత్తు నిర్వహించిన అనంతరం జిల్లాలో యువ నాయకుడు టీజీ భరత్ పేరును సామాజిక సమీకరణలు పరిగణలోకి తీసుకొని జనసేన, బీజేపీ, టీడీపీలోని ఆయా వర్గాల సీనియర్ నాయకులతో చర్చలు జరిపిన అనంతరం టీజీ భరత్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌కు టీజీ భరత్‌తో ఎంతో సన్నిహిత్యం ఉంది.దీంతో నారా లోకేష్ కూడా మద్దతు మిగతా 2లో



మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న బిసి జనార్ధన్‌రెడ్డి

- ఒకే జిల్లాలో ఇద్దరికి మంత్రి పదవులు
- ఐదవసారి ఫరూక్.. మొదటిసారి బీసీ
- 1985 తర్వాత నంద్యాల పార్లమెంట్‌లో ఇద్దరికి



మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎన్ఎండి ఫరూక్

## నంద్యాల జిల్లాకు
# చంద్రబాబు భారీ నజరానా

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు నంద్యాల జిల్లాకు భారీ నజరానాను అందించారు. మంత్రివర్గ కూర్పులో నంద్యాల జిల్లాలో ఇద్దరికి మంత్రి పదవులు కట్టబెట్టారు. టీడీపీ సీనియర్ నేత ఎన్ఎండి ఫరూక్ 5వసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా, రెండవసారి బనగానపల్లె నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన బిసి జనార్థన్‌రెడ్డికి మొదటిసారి అవకాశం కల్పించారు. 1985లో దివంగత ఎన్టీఆర్ హాయాంలో నంద్యాల పార్లమెంట్‌లో ఇద్దరికి మంత్రులుగా అవకాశం కల్పించగా ప్రస్తుతంచంద్రబాబు నాయుడు నంద్యాల, బనగానపల్లె ఎమ్మెల్యేలు ఎన్ఎండి ఫరూక్,బిసి జనార్థన్‌రెడ్డిలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు.సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మిగతా 2లో



ప్రధాన మంత్రితో రాష్ట్ర మంత్రివర్గం

# నేడు మోగనున్న బండి గంట



**కర్నూలుఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేడు బడి గంటలు మోగనునానయి. రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 24 నుంచి జూన్ 12వరకు వేసవి సెలవుల తర్వాత విద్యా సంవత్సరం ప్రారంభమైంది. దీంతో పాఠశాలలకు విద్యార్థులు ఉత్సాహంగా పరుగులు పెడుతున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు సిద్ధం చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు ముందుగానే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచనలు మిగతా 2లో

- వేసవి సెలవుల తర్వాత తెరుచుకున్న పాఠశాలలు
- ఉత్సాహంగా పాఠశాలలకు విద్యార్థులు
- సర్కారు బడుల్లో అరకొర వసతులు
- పాఠశాలలకు పూర్తి స్థాయిలో చేరని విద్యా కానుకలు

పట్టణంలో లోపించిన పారిశుద్ధ్యం..

# పొంచి ఉన్న అనారోగ్యం

- ప్రధాన రహదారులు,కూడళ్లలో కనిపించని పారిశుద్ధ్యం
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కూరుకుపోయిన చెత్త
- వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధుల బెడద
- ఇంటి వద్ద చెత్తను సైతం సేకరించని మున్సిపల్ కార్మికులు



పేరుకపోయిన చెత్త ,చెత్త తొట్టీల వద్ద కుక్కలు

# ఫీజుల భారం

2లో




- టెక్నో-ఈ-టెక్నో,బలంపిక్‌యార్డు పేరుతో దోపిడీ
- వ్యాపార కేంద్రాలను తలపిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలు
- చూసిచూడనట్లు ఉంటున్న విద్యాశాఖ అధికారులు
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

సూర్య



# నంద్యాల జిల్లాకు చంద్రబాబు భారీ నజరానా

(మొదటి పేజీ తరువాయి)

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బుధవారం కొలువుదీరింది. గన్నవరంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబుతోపాటు 24 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో నంద్యాల నుంచి నాల్గవసారి గెలుపొందిన ఫరూక్, రెండవసారి బనగానపల్లె నుంచి గెలుపొందిన బిసి జనార్థన్‌రెడ్డిలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 1985లో అప్పటి దివంగత ఎన్టీ రామారావు మంత్రివర్గంలో ఆత్మకూరు నుంచి గెలుపొందిన బుడ్డా వెంగల్‌రెడ్డికి కర్షక శాఖ మంత్రిగా, నంద్యాల నుంచి గెలుపొందిన ఎన్ఎండి ఫరూక్‌కు చక్కెర శాఖ మంత్రిగా పని చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా నంద్యాల జిల్లాలో తెలుగుదేశం పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. నంద్యాల పార్లమెంట్‌లోని ఏడు అసెంబ్లీలతోపాటు నంద్యాల పార్లమెంట్‌ను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. ఎన్ఎండి ఫరూక్ 1985లో చెక్కరశాఖతో పాటు వక్ఫ్‌బోర్డు, మైనార్టీ శాఖ మంత్రిగా, 1994లో శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఐదేళ్లు పని చేశారు. 1999లో 2002 వరకు మున్సిపల్ శాఖతో పాటు వక్ఫ్‌బోర్డు, మైనార్టీ శాఖ, హజ్ కమిటీ ఛైర్మెన్‌గా పని చేశారు. 2002 మంత్రి వర్గ విస్తరణలో చంద్రబాబు ఉన్నత విద్యాశాఖ మంత్రిగా అవకాశం కల్పించారు. తిరిగి 2017 టిడిపి అధినేత ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి మండలి ఛైర్మెన్‌ను చేసింది. 2018 నవంబర్‌కు మండలి ఛైర్మెన్‌గా ఆ తరువాత మంత్రి వర్గ విస్తరణలో 2019వరకు వైద్య ఆరోగ్యం శాఖ మంత్రిగా పని చేశారు. 2024 ఎన్నికల్లో 5వసారి నంద్యాల నుంచి పోటీ చేసిన ఫరూక్ తన సమీప వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డిపై భారీ మెజార్టీతో గెలుపొందారు. తాజాగా ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం శాఖల కేటాయింపు ఉంటుంది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో బనగానపల్లె నుంచి రాజకీయ ఆరంగేట్రం చేసిన బిసి జనార్థన్‌రెడ్డి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తన సమీప వైసీపీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డిపై భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆ ఎన్నికల్లో నంద్యాల పార్లమెంట్‌లో బనగానపల్లె ఒక్క అసెంబ్లీనే టీడీపీ ఖాతాలో పడింది. 2019 ఎన్నికల్లో తిరిగి పోటీ చేసిన బిసి జనార్థన్‌రెడ్డి వైసీపీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డిపై తక్కువ మెజార్టీతో ఓటమి చెందారు. 2024 ఎన్నికల్లో బనగానపల్లె నుంచి బరిలో దిగిన బిసి జనార్థన్‌రెడ్డి తన సమీప వైసీపీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డిపై మరోసారి భారీ మెజార్టీతో గెలుపొందారు. తాజాగా ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో తెలుగుదేశం ప్రభుత్వం నంద్యాల పార్లమెంట్ నుంచి ఫరూక్‌కు కర్నూలు పార్లమెంట్ నుంచి ఇద్దరికి అవకాశం కల్పిస్తూ వచ్చింది. తెలుగుదేశం పార్టీ అధికారాన్ని కైవసం చేసుకున్న ప్రతిసారి ఫరూక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తూ వచ్చింది. ఈసారి ఆయనను చంద్రబాబు మంత్రివర్గంలోకి తీసుకున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా నంద్యాల పార్లమెంట్‌లో బిసి జనార్థన్‌రెడ్డికి మంత్రి అవకాశాన్ని కల్పించారు. సార్వత్రిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్‌చేయడమే ఇందుకు కారణంగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. కర్నూలు పార్లమెంట్‌లో 7 అసెంబ్లీలకు గాను పొత్తులో ఆదోని బీజేపీకి కేటాయించగా మిగిలిన ఆరు స్థానాల్లో పోటీ చేసిన టీడీపీ అభ్యర్థుల్లో ఆలూరులో వీరభద్ర గౌడ్, వైసీపీ అభ్యర్థి విరుపాక్షిపై మంత్రాలయంలో టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రారెడ్డి, వైసీపీ అభ్యర్థి బాలనాగిరెడ్డిపై ఓటమి చెందారు. మంత్రివర్గ కూర్పులో ముందు నుంచి ఫరూక్, బిసి, కోట్లతోపాటు అఖిలప్రియ పేర్లు ఆశావాహుల జాబితాలో ఉన్నారు. రాజకీయ సమీకరణాలతోపాటు సామాజిక సమీకరణలో భాగంగా రాష్ట్రంలో మైనార్టీల నుంచి ముగ్గురు గెలుపొందగా ఫరూక్ సీనియర్ కావడంతోపాటు పార్టీకి విధేయుడుగా ఉండటంతో ఆయనకు అవకాశం దక్కింది. బిసి జనార్థన్‌రెడ్డి ఫ్యాక్షన్ నియోజకవర్గమైన బనగానపల్లెలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కష్టపడ్డారు. చంద్రబాబు, నారా లోకేష్‌కు సన్నిహితంగా ఉంటూ వచ్చారు. పార్టీ కష్టకాలంలో ప్రకాశం, నెల్లూరు జిల్లాల పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించారు. ఈ క్రమంలోనే ఆయనను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కోట్ల కుటుంబ వారసులైన ఉమ్మడి కర్నూలు జిల్లా సీనియర్ నేత డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డితోపాటు అఖిలప్రియకు మంత్రి వర్గ కూర్పులో అవకాశం కల్పించలేకపోయారు. మరి కోట్ల కుటుంబానికి ఎలాంటి హామీ లభించిందో వేచి చూడాలి.

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షించిన

# జిల్లా కలెక్టర్, అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవ వేడుకను కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రత్యక్ష ప్రసారం ద్వార జిల్లా కలెక్టర్ జి.సృజన వీక్షించారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు,ఇతర మంత్రివర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం గన్నవరం వద్ద కేసరపల్లిలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ఏడు చోట్ల జిల్లా యంత్రాంగం ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు చేసింది. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్వో మధుసూదన్‌రావు, ఇతర జిల్లా అధికారులు ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఆర్అండ్‌బీ ఎస్ఈ నాగరాజు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్‌రెడ్డి, హౌసింగ్‌పీడీ సిద్ధలింగమూర్తి, జెడ్పీ సీఈవో నాసరరెడ్డి, కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి, కలెక్టరేట్‌లోని వివిధ కార్యాలయాల సిబ్బంది, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నేడు మోగనున్న బండి గంట

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. పాఠశాలల పరిశుభ్రతతోపాటు స్కూల్‌కు వచ్చే విద్యార్థులకు బుక్స్, విద్యాకానుకలు అందజేయాలని తెలిపారు. కానీ చాలా పాఠశాలల్లో పారిశుధ్య లోపం స్పష్టంగా కనిపిస్తుంది. కొన్ని పాఠశాలల్లో కిటికీలు, తలుపులు పాడైపోయి ఉన్నాయి. చాలా పాఠశాలల్లో కంపచెట్లు పెరిగి పారిశుధ్య లోపంతో కనిపిస్తున్నాయి. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు తగినంత బుక్స్, విద్యా కానుకలు అందజేయడానికి సరిపడా సరఫరా కాలేదని సమాచారం. విద్యాశాఖ అధికారులు పాఠశాలల్లో మౌలిక వసతులు, పారిశుధ్యంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఫీజుల భారం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** పేద, మధ్యతరగతి ప్రజలకు వారి పిల్లల చదువులు భారంగా మారాయి. ప్రైవేటు పాఠశాలల మోజులో పడి వారి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ప్రభుత్వ బడుల కంటే ప్రైవేటు పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఉంటుందని పేద, మధ్యతరగతి ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. వారి ఆలోచనలను ఆసరా తీసుకున్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు తమకు ఇష్టం వచ్చినట్లు వసూలు చేస్తున్నారు. పాఠశాలల్లో టెక్నో, ఈ–టెక్నో, ఒలంపియాడ్ తదితర పేర్లతో దోపిడీకి పాల్పడుతున్నారు.

**వ్యాపార కేంద్రాలుగా విద్యాసంస్థలు :**

సమాజ సేవపేరుతో ప్రారంభించిన ప్రైవేటు విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలను తలపిస్తున్నాయి. ఏ పాఠశాలలో చేరిన అదే పాఠశాలలో నోట్‌బుక్స్, యూనిఫాం, షూస్, టై, బెల్టు, సాక్సు కొనుక్కోవాలని సూచిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో దొరికే ధరల కంటే తక్కువకే అందించాలని నిబంధ ఉన్నా తమవి నాణ్యమైనవని, తమ ధఱ ఇంతేనని తీసుకోవాలని చెబుతున్నారు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు చేసేదేమీ లేక అధిక ధరలకు వాటిని కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉంది. నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. జిల్లా మొత్తం 2,251పాఠశాలలు ఉండగా ఇందులో 738ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలున్నాయి. అందులో 1,45,122మంది వరకు విద్యార్థిణి, విద్యార్థులు చదువుతున్నా రు. ప్రైవేటు, కార్పొరేటర్ పాఠశాలల్లో ఒక పిల్లవాని చదివించుకోవాలంటే తమకు రూ.40వేల నుంచి రూ.80వేల వరకు ఖర్చు వస్తుందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. చేసిన కష్టమంతా పిల్లల చదువులకే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థి చదువు ఖర్చులను పరిశీలిస్తే :**

| | |
|---|---|
| 1వ తరగతి విద్యార్థి ఫీజు | 6.బెల్టు,టై: రూ.200 |
| 1.స్కూల్‌ఫీజు: రూ.20వేలు | 7.స్కూల్‌బ్యాగ్: రూ.వెయ్యి |
| 2.బుక్స్: రూ.6వేలు | 8.బస్సు ఛార్జీ ఫీజు: రూ.10వేలు |
| 3.రెండు జతల యూనిఫాం: రూ.3వేలు | |
| 4.2జతల షూస్: రూ.1,600 | మొత్తం రూ.41,200లు |
| 5.4జతల షూస్:రూ.400 | |

**నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి: సోమన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు :** అధికంగా ఫీజులు కట్టించుకుంటున్న పాఠశాలల మీద జిల్లా అధికారులు కొరడా ఝుళిపించాలి. విద్యాహక్కుచట్టం ప్రకారం పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు అమ్మకూడదన్న నిబంధన ఉన్నా పాఠశాలలు దొంగదారిన తక్కువ ఖర్చుతో పాఠ్య పుస్తకాలు ముద్రించుకొని అధిక ధరలకు అమ్ముతూ విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయి. ఇలా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న ఏ పాఠశాలకైనా గుర్తింపు రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

(మొదటి పేజీ తరువాయి)

# టీజీ భరత్ అను నేను..!



రాష్ట్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న టీజీ భరత్

ఇవ్వడంతో మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. కర్నూలు జిల్లా నుంచి మంత్రి వర్గంలో ఒకే ఒక్కడికి అవకాశం రాగా..ఆఅవకాశం కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్‌కు దక్కింది. గత 2019 ఎన్నికల్లో కర్నూలు అసెంబ్లీ నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలిచి తక్కువ మెజార్టీతో టీజీ భరత్ పరాజయం పాలయ్యారు. దీంతో మరోసారి 2024లో కర్నూలు అసెంబ్లీ నుంచి పోటీ చేసి వైసీపీ అభ్యర్థి ఎం ఏ.ఇంతియాజ్‌పై విజయం సాధించారు. జిల్లాలోని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి వాల్మీకి పేరును, టీజీ భరత్ పేరును అధిష్టానం పరిశీలించి టీజీ భరత్‌ను ఎంపిక చేశారు.

**నాడు తండ్రి.. నేడు తనయుడు :** కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్ రాష్ట్ర మంత్రిగా బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్ టీజీ భరత్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆయన ప్రమాణస్వీకారం చేశారు. టీజీ భరత్ తండ్రి టీజీ వెంకటేష్ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనర్‌ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేశారు. అయితే ఆయన తర్వాత తనయుడు టీజీ భరత్‌కు టీడీపీ ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కింది.

**కర్నూలులో సంబరాలు :** రాష్ట్ర మంత్రిగా టీజీ భరత్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా కర్నూలులో పండుగ వాతావరణం నెలకొంది. టీజీ భరత్ ప్రమాణ స్వీకారాన్ని ఆయన అభిమానులు, టీడీపీ శ్రేణులు లైవ్ స్క్రీన్ ద్వారా వీక్షించారు. ఇంగ్లీష్‌లో టీజీ భరత్‌ప్రమాణస్వీకారం చేయగా కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కర్నూలులోని టీడీపీ శ్రేణులు మౌర్య ఇన్ వద్ద టీజీ భరత్ అభిమానులు రంగులు చల్లుకొని సంబరాలు చేసుకున్నారు. ప్రకాష్ నగర్ ఆర్చి వద్ద సీఎంచంద్రబాబు, టీజీ భరత్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ధర్మపేట సర్కిల్, కొండారెడ్డిబురుజు వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొని నృత్యాలు చేశారు.





సంబరాలు చేసుకుంటున్న టీడీపీ శ్రేణులు, టీజీ భరత్ అభిమానులు

**బయోడేటా :**

**నియోజకవర్గం :** కర్నూలు
**టీడీపీ ఎమ్మెల్యే :** టీజీ భరత్
**తండ్రి :** టీజీ వెంకటేష్
**తల్లి :** టీజీ రాజ్యలక్ష్మి
**పుట్టిన తేదీ:** 05.08.1976
**కుటుంబం:** టీజీ.శిల్ప(భార్య), టీజీ విభూ (కుమారుడు), శ్రీఆర్య(కుమార్తె), సోదరి జ్యోత్స్న, మరో సోదరి మౌర్య
**విద్యార్హతలు:** ఎంబీఏ(యూకే)
**స్వస్థలం:** కర్నూలు
**వృత్తి:** పారిశ్రామికవేత్త, సీఎండీ, శ్రీరాయలసీమ హై స్ట్రేంగ్స్, హైపో లిమిటెడ్ కంపెనీ
**రాజకీయ నేపథ్యం:** తండ్రి టీజీ వెంకటేష్ రెండుసార్లు ఎమ్మెల్యేగా, చిన్ననీటిపారుదల శాఖ మంత్రి, రాజ్యసభ సభ్యునిగా పనిచేశారు.
**సేవాకార్యక్రమాలు:** టీజీబీ యూత్ ద్వారా సేవా కార్యక్రమాలు.

# మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన బీసీ జనార్ధన్‌రెడ్డి

## – కొలిమిగుండ్లలో అంబరాన్నంటిన సంబరాలు


కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుంటన్న టీడీపీ కార్యకర్తలు

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజార్టీతో బనగానపల్లె ఎమ్మెల్యేగా గెలుపొందిన బీసీ జనార్ధన్ రెడ్డికి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి క్యాబినెట్‌లో మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా కొలిమిగుండ్లలో తెలుగుదేశం పార్టీ నాయకులు అందెరాము ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు వద్ద నుంచి టపాసులు కాల్చుకుంటూ డ్రమ్స్ మోగించుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండులో తెలుగు తమ్ముళ్లకు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ర్యాలీగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు వెళ్లి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని టీవీలో తిలకించారు. అక్కడ కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మదనంతపురం గ్రామంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి నంద్యాల ప్రసాద్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి కోటపాడు శివరామిరెడ్డి, కొప్పుల శివ, ఎర్రగుడి చిన్న దస్తగిరి, మాజీ ఎంపీటీసీ చంద్ర శేఖర్, లాయర్ మధు, లాయర్ మంద విజయ్ కుమార్, గూడూరు నాగేశ్వర రెడ్డి, ఐరన్‌షాప్ నాగేశ్వర రెడ్డి, మాలమహానాడు మండల అధ్యక్షుడు బుగ్గ రాముడు, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు దస్తగిరి, టీడీపీ నాయకులు పోతుల ఓబులేసు, టైలర్ వెంకటరాముడు, బేకరీ వెంకటేష్, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోర్టు ఉత్తర్వులు ధిక్కరించిన వారిపై

# చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న న్యాయవాదులు

**కర్నూలురూరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని 1వవార్డు ఖండేరిలో మున్సిపల్ ఎంప్లాయిస్ క్వార్టర్స్‌లో అక్రమ కట్టాలను తొలగించాలని న్యాయవాదులు మధుబాబు, రాజేష్ మున్సిపల్ అధికారులను కోరారు. బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1వవార్డు మున్సిపల్ ఎంప్లాయిస్ క్వార్టర్స్ పార్కు స్థలంలో గతంలో అంగన్‌వాడి సెంటర్‌ఉండేదన్నారు. అంగన్‌వాడి సెంటర్ శిథిలావస్థకు చేరుకోవడంలో అధికారులు మార్పు చేయడం జరిగిందన్నారు. ఆ స్థలంలో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపట్టడంలో మున్సిపల్ ఎంప్లాయిస్ క్వార్టర్స్ అభివృద్ధి కమిటీ తరపున జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో హైకోర్టును ఆశ్రయించామన్నారు. స్పందించిన హైకోర్టు ఆ స్థలంలో తీర్పు ఇచ్చేంతవకు ఎలాంటి నిర్మాణాలు జరుగకూడదని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అయితే కోర్టు ఆదేశాలను సైతం అతిక్రమించి నిర్మాణం జరపడం దారుణమన్నారు. కావునా మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమంగా జరుగుతున్న నిర్మాణం నిలిపివేయాలని వారు కోరారు.

# పత్తి విత్తనాలు సబ్సిడీ ధరకు రైతులకు అందించాలి


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతుసంఘం నాయకులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లాలోని రైతులకు పత్తి, వరి, మొక్కజొన్న విత్తనాలను ప్రభుత్వమే సబ్సిడీ ధరకు రైతులకు అందించాలని కోరుతూ నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిని కలిసి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ కూడిన మిత్రబృందం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయాధికారులు ప్రస్తుతం జీలుగ, పిల్లిపెసర, కందులు, వేరుశనగ విత్తనాలను మాత్రమే సరఫరా చేస్తున్నారని అయితే అవికూడా రైతులకు సరిపడా అందించడం లేద న్నారు. ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సకాలంలో పడడంతో మొక్కజొన్న విత్తనాల కోసం రైతులు ప్రైవేటు విత్తనాల అంగళ్ల చుట్టూ తిరుగుతున్నారని ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక రేట్లకు కొనుగోలు చేసి అవి నాణ్యమైనవా కాదా అర్థంకాని పరిస్థితిలో రైతులు ఉన్నారన్నారు. అదే విధంగా వరి నారుమళ్లు వేయుటకు ఎన్‌డీఎల్ ఆర్7, బీపీటీ 5204 రకం విత్తనాల కోసం ప్రైవేటు వ్యాపారస్తులు గ్రామాల్లోని రైతుల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేస్తూ నష్టపోతున్నారని అన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ ఈ సమస్యలపై స్పందించి వ్యవసాయ అధికారుల ద్వారా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన నాణ్యమైన వరి,పత్తి ,మొక్కజొన్న విత్తనాలను సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రుడు, సుబ్బరాయుడు, శివరామిరెడ్డి, అంబయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలసభ భవితకు సోపానాలు

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్ :** బాలసభ విద్యార్థుల భవితకు సోపానాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని డబ్ల్యు గోవిందిన్నె గ్రామంలో అంగన్‌వాడి కార్యకర్త తులసమ్మ ఆధ్వర్యంలో బాలబాలికలకు బాలసభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాలసభ ద్వార విద్యార్థుల్లో స్వయం నిర్ణయాత్మక అంశాలను వివరిస్తూ నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పించారు. బాలసభ ద్వార విద్యార్థులకు ఆటపాటలు ఆలోచన ఆచరణల గురించి అవగాహన కల్పించారు. అనంతరం బాలల హక్కుల గురించి చర్చించి వారికి అవగాహన కల్పించారు. బాలసభ ద్వార పిల్లల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం బాలసభ ద్వార నేర్చుకున్న అంశాలు పిల్లలకు భవిష్యత్తులో ఏదో ఒక రంగంలో స్థిరపడటానికి అవసరమైన ఉత్సుకత రావడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.


బాలసభ కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ, ఆయా రియాజ్‌బి, అంగన్‌వాడి కార్యకర్త తులసమ్మ, బాలబాలికలు పాల్గొన్నారు.

# క్రైమ్ స్పాట్

## రోడ్డు ప్రమాదంలో

# ఎల్‌ఎల్‌సి కెనాల్ సెక్యూరిటీ గార్డులు ఇద్దరు మృతి

## కెనాల్‌పై గస్తీ తిరిగి వస్తూ బైక్ ప్రమాదంలో మృతి


ప్రమాదంలో మృతి చెందిన సోమశేఖర్, కాళింగలు

**హొలహర్వి, మేజర్‌న్యూస్:** హొలహర్వి మండలం బాపురం ఎల్ ఎల్ సి కెనాల్ సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న హెూస్పెట్ ఎస్ ఐ ఎస్ సెక్యూరిటీ కంపెనీకి చెందిన ఆలూరు మండలం పెద్ద హెూతూరు కు చెందిన సోమశేఖర్, బాపురం గ్రామానికి చెందిన కాళింగ లు కెనాల్ పై గస్తీ ముగించుకొని తిరిగి వస్తుండగా వర్షం రావడంతో తొందరగా గమ్యం చేరడానికి వస్తూ బైక్ అదుపుతప్పడంతో బైక్ పై ప్రయాణిస్తున్న సోమశేఖర్,కాళింగ లు అక్కడిక్కడే మృతి చెందారు.అయితే గస్తీకి వెళ్లిన వారు ఎంటసేపటికి తిరిగి రాకపోవడంతో మిత్రులు రాత్రి వెతకగా ఎక్కడ దొరకలేదు.కొంతసేపు మోగిన సెల్ లు స్విచ్ఛాఫ్ అయ్యాయి.ఉదయం రోడ్డు మీదుగా వెళ్తున్న కొందరు వ్యక్తులు పొలంలో పడివున్న వారిని గుర్తించి హొలహర్వి పోలీసులు కు సమాచారం అందించారు.పోలీసులు మృతదేహాలను ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతదేహాలకు పోస్టు మార్టం నిర్ణయించారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామన్నారు.అయితే మృతి చెందిన సోమశేఖర్ కు భార్య ఇద్దరు కూతుర్లు ఉండగా కాళింగ కు భార్య ఇద్దరు కుమారులు సంతానం.చిన్న వయసులో తండ్రులను కోల్పోయిన చిన్నారులు ను చూసి కుటుంబ సభ్యులు రోదించారు.బాధిత కుటుంబాలను ప్రభుత్వంతో పాటు సెక్యూరిటీ కంపెనీ యాజమాన్యం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.


తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారులు

## ప్రభుత్వం నుండి అనుమతి పొందిన రకాలను

# మార్కెటింగ్ చేయాలి

**నంద్యాలరూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నుండి అనుమతి పొందిన రకాలను మాత్రమే మార్కెటింగ్ చేయాలని నంద్యాల మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. బుధవారం నంద్యాల పట్టణ శివారులో ఉన్న బబ్బూరి ఆగ్రో ఇండ స్ట్రీస్, జైదీప్ సీడ్స్ విత్తన శుద్ధి కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి మురళీక్రిష్ణ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేసి వరి విత్తనం ప్రాసెసింగ్ విధానాన్ని మరియు ప్యాకింగ్ విధానాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫౌండేషన్ రిజిష్టర్ బ్రీడర్ రిజిష్టర్ సక్రమంగా నిర్వహించాలన్నారు. విత్తనాలను ప్రాసెసింగ్ చేసేటపుడు కల్తీ లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అదే విధంగా ప్రాసెసింగ్ చేసేటపుడు ఒక రకం విత్తనాలు మరో రకం విత్తనాలు కలువకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. విత్తన చట్టం 1966కు అనుకూలంగా వ్యాపారాలు చేసుకోవాలని లేనిచో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిగా చంద్రబాబు

# ప్రమాణ స్వీకారం చేయడం పట్ల సంబరాలు


ఎల్లార్తిలోకేక్‌ను కట్ చేస్తున్న నాయకులు, కార్యాకర్తలు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** ఆంధ్రా రాష్ట్రానికి టీడీపీ తరుపున నాలుగో సారీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడుకి జేజేలు కొడుతూ మండలంలోని టీడీపీ, జనసేనా, బీజేపీ నాయకులు, కార్యా కర్తలు బుధవారం ఘనంగా సంబరాలు చేసుకున్నారు. హొళగుంద బస్టాండ్‌లో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాలు కాల్చారు. ఎల్లార్తి గ్రామాలో ఆంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రజాసేవకుడు మల్లికార్జున సోదరుడు లక్ష్మికాంత్ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి ఒకరినోకరు తినిపించుకున్నారు.ఆదేవిధంగా మండలంలోని గజ్జహల్లి గ్రామంలో కూడా పెద్ద ఎత్తున బానాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.పలు గ్రామాల్లో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.కూటమితో అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నాయకులు, కార్యాకర్తలు చెప్పారు. కార్యాక్రమంలో ఏఈఎన్ ప్రసాద్, ఈరన్న, సుధకార్, గాది, రాముడు, రాజశేఖర్, మోహన్, నాగరాజు ఆయా పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడాలని కోడుమూరు అభివృద్ధి కమిటి నాయకులు డా షాకీర్,క్రిష్ణయ్యలు అన్నారు. బుధవారం యూత్ రక్రియేషన్ క్లబ్ లో సమావేశం అయ్యారు. కోడుమూరు అభివృద్ధి కమిటీ సర్వసభ్య సమావేశంలో కెడీసీ వారు మాట్లాడుతూ జిల్లా అటవీశాఖ అధికారి అనుమతితో ఐదు అడుగుల 300ల మొక్కలు తెప్పించడం జరిగిందన్నారు. ఏపీవో రవిప్రకాష్ అనుమతితో ఎనర్జీసీ పనుల కింద 300 పాదులు కూడా తీయడం జరిగిందన్నారు. కావున కోడుమూరు అభివృద్ధి కమిటీ వారు పర్యావరణ పరిరక్షణ భాగంగా కోడుమూరులోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు, వినాయక ఘాటు నందు, ఏబీమ్ చర్చి నందు, మదర్స స్థలాలల్లో ఆయా కమిటీ వాళ్ళ యొక్క అనుమతితో మొక్కలు నాటడానికి కమిటీ వారు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిన్నారు. ఈ కార్యక్రమము శనివారం 15 వతేదీన చేపట్టబోయే కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు. ఈ సమావేశంలో కేడీసీ జనరల్ సెక్రెటరీ జయన్న గౌరవాధ్యక్షులు టెలిఫోన్ రాముడు, ఉపాధ్యక్షులు జయరాం, జాయింట్ సెక్రెటరీ హుస్సేన్,సోమమోహన్, హనుమంతప్ప, తదితరులు పాల్గొన్నారు.

## కాటసానికి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

**బనగానపల్లెరూరల్,న్యూస్ :** బనగానపల్లె పట్టణంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్ రెడ్డికి అభిమానులు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి కాటసాని చంద్రశేకర్ రెడ్డిని పూలమాలలతో శాల్వతో సత్కరించడం జరిగింది. బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధిలో మంత్రిగా బీసీ జనార్ధన్ రెడ్డి తనదైన శైలిలో అభివృద్ధి చేస్తారని అలాగే కాటసాని చంద్రశేఖర్‌కు పార్టీకి అండగా నిలిచి విజయానికి కారణమయ్యారని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి కాటసాని చంద్రశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



కాటసాని చంద్రశేఖర్ రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

## సంబరాలు చేసుకున్న టిడిపి శ్రేణులు



ఎంఎస్ఆర్ ఆఫీస్ నందు సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు నాల్గవ సారి ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా బుధవారం టిడిపి నాయకులు పట్టణంలోని ఎంఎస్ఆర్ ఆఫీస్ నందు టిడిపి పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, ధర్మారం మన్నె చిన్ననాగిరెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి యువనాయకులు ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డిలు టిడిపి నాయకులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. సంబరాల అనంతరం ఒకరినొకరు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఎంఎస్ఆర్ అభిమానులు, అనుచరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జమ్మూ కాశ్మీర్‌లోని వైష్ణోదేవి నుంచి శివ్‌ఖోడికి వెళ్తున్న హిందూ భక్తుల బస్సుపై పాకిస్తాన్ పెంచి పోషించిన ఇస్లామిక్ జిహాదీ ఉగ్రవాదులు చేసిన పిరికిపంద దాడిలో పది మంది అమాయక హిందూ యాత్రికులు మరణించడం బాధాకరమని విహెచ్‌పి బజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శేషసాయి, వాసు తదితరులు తెలిపారు. గురువారం ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ భారత రాష్ట్రపతికి లేఖ రాశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన జమ్మూ కాశ్మీర్‌లోని యాత్రికులపై ముష్కరుల దాడి అమానుషమన్నారు. జమ్మూ కాశ్మీర్ చాలా కాలంగా పాకిస్తాన్ పెంచి పోషించిన ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటోందని ఆర్టికల్ 370ని తొలగించిన తరువాత అక్కడ ప్రశాంత వాతావరణానికి ఒక ఆశాజ్యోతి వచ్చిందని కానీ ఉగ్రవాదుల మనోబలం తగ్గలేదని హిందువులను లక్ష్యంగా చేసుకుని చంపే సంఘటనలు పెరిగాయని తెలుస్తుందన్నారు. వీటన్నింటి వెనుక పాకిస్తాన్ హస్తం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుందన్నారు. దేశంలో కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసే సమయంలో ఇలాంటి దుస్సాహసోపేతమైన చర్యకు పాల్పడడం ద్వారా ఇస్లామిక్ ఉగ్రవాదులు దేశ సార్వభౌమాధికారానికి సవాలు విసిరారు. బజరంగ్‌దళ్ మరణించిన హిందూ యాత్రికులకు నివాళులర్పిస్తూ ఈ దారుణమైన చర్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ఇటువంటి కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించడానికి నిర్ణయాత్మక, కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. ఇటువంటి అంశాలను ప్రోత్సహించే అంతర్గత, విదేశీ సంస్థల పట్ల కఠిన విధంగా వ్యవహరించాలని అభ్యర్థిస్తున్నాము.



రాష్ట్రపతికి పంపుతున్న విహెచ్‌పి బజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి

# 'మేడం సి' కాశీపురంకు రెడ్డమ్మ స్మారక రాష్ట్రస్థాయి అవార్డు



కుప్పం రెడ్డమ్మ స్మారక రాష్ట్రస్థాయి అవార్డుతో కాశీపురం ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న రెడ్డమ్మ ట్రస్ట్ అధ్యక్షురాలు రామలక్ష్మి

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** తనలో దాగివున్న కళను... రచయితను రూపుదిద్దుకుంటూ సీనియర్ జర్నలిస్టుగా తనలోని భావాలను కలంతో రాస్తూ 'మేడం సి' ఆవిష్కరణతో అందరి మన్ననలు పొందుతున్న కాశీపురం ప్రభాకర్‌రెడ్డికి కుప్పం రెడ్డమ్మ స్మారక రాష్ట్రస్థాయి అవార్డు రావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని నంద్యాల జిల్లా జర్నలిస్టుల సంఘం గౌరవాధ్యక్షులు ఎం.జనార్ధన్‌రెడ్డి, తదితరులు అభినందించారు. గురువారం చిత్తూరు జిల్లాలో రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో రె డ్డమ్మ ట్రస్ట్ అధ్యక్షురాలు డాక్టర్ రామలక్ష్మి ఈ అవార్డును అందజేశారు. క్రికెట్ నేపథ్యంలో వచ్చిన ఈ నవలలో రాయలసీమ సంస్కృతి గొప్పదనాన్ని అద్భుతంగా వివరించారని వక్తలు పేర్కొన్నారు. రచయిత ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేవలం ఏడాది కాలంలోనే మూడు ముద్రణలకు నోచుకుని పాఠకులను విశేషంగా అలరిస్తోందని అన్నారు. నంద్యాల జిల్లాలోని కుకూ ఎఫ్‌లో ప్రసారం అవుతోన్న మొట్టమొదటి నవల మేడం సి అని కేవలం 40రోజుల్లో దాదాపు 10వేల మంది శ్రేతలు వినడం ద్వారా రికార్డు సృష్టించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, ప్రముఖ రచయితల మునిసురేష్, ఎంఆర్ అరుణకుమారి, రోహిణి, డాక్టర్ సుగుణరావు, తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో

# సంబరాలు చేసుకున్న టీడీపీ నాయకులు



బాణాసంచా కాలుస్తున్న హాలహర్వి టీడీపీ నాయకులు

**ఆలూరు, హాలహర్వి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు నాల్గవ సారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఆలూరు టీడీపీ కార్యాలయంలో యువ నాయకులు గిరి మల్లేష్ గౌడ్ ఆదేశాలతో నాయకులు రామ యాదవ్, నారాయణ, కేశన్న, రవియాదవ్, వన్నూర్‌వలి, జగన్, అంబన్న, అంజి, రామాంజనేయులు, లక్ష్మిపతి, ఉరుకుంద, శివలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోగా హాలహర్విలో రోడ్డుపై బాణా సంచా కాల్చి సర్పంచ్ మల్లికార్జున, నాగరాజు, మారుతి, శ్రీధర్, మంజునాథ్, శ్రీనివాసులు, కిషోర్, ఛత్రపతి, వీరేష్, హనుమంతప్పలు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ఆలూరు లో కేక్ కట్ చేస్తున్న టీడీపీ యువ నాయకులు

### అంబరాన్నంటిన

# తెలుగుదేశం కార్యకర్తల సంబరాలు

### – పలుచోట్ల కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్న కార్యకర్తలు

**అవుకు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అవుకులో బీసీ జనార్ధన్ రెడ్డి మంత్రిగా ఎంపిక కావడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని పలు ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు కేకులు కట్ చేసి ఆనందాన్ని చాటుకున్నారు. రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షుడు ఎస్. వెంకటరమణ నాయక్ మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఐ. ఉగ్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్‌ను కట్ చేసి బీసీకి , చంద్రబాబునాయుడుకు జయజయ ధ్వానాలను పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కూడా బీసీ జనార్ధన్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు అత్యంత కీలకమైనవని పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఆయన ఒక నంద్యాల జిల్లాలోనే కాకుండా నెల్లూరు, ఓంగోలు పార్లమెంట్ నియోజకవర్గాల ఇంచార్జిగా



కేక్ కట్ చేస్తున్న తెలుగుదేశం కార్యకర్తలు

పార్టీ బలోపేతం కొరకు అత్యంత కృషి చేశారని తెలుగుదేశం పార్టీ పలుచోట్ల కిందిస్థాయి నుంచి బలపడటం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ విజయంలో ప్రజలు, ఉద్యోగులు, కార్యకర్తలు చేసిన కృషి అమోఘమని కొనియాడారు. బీసీ జనార్ధన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వడంపట్ల తామందరూ ఎంతో సంతోషంగా ఉన్నట్లు ఆయన పార్టీకి చేసిన సేవకు గుర్తించి చంద్రబాబునాయుడు ఆయనను మంత్రివర్గంలోకి తీసుకోవడం అత్యంత సమంజసమైన విషయమని అన్నారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెల్పుతూ ఆయనకు జనార్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల నాగిరెడ్డి, ఇంకా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే బస్టాండు ప్రాంతంలో ఐ. ఉగ్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కేక్‌ను కట్ చేసి తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయ భాస్కర్ రెడ్డి, పలువురు స్థానిక నాయకులు తిక్కన్న, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని శింగనపల్లె గ్రామంలో ప్రజలు బీసీ మంత్రి కావడంపట్ల అత్యంత ఉత్సాహాన్ని చూపిస్తూ కేక్ కట్ చేసి తమ ఆనందోత్సవాలను తెల్పుకున్నారు.

ఈఏపీ సెట్‌లో

# రావూస్ విద్యాసంస్థల విజయ పరంపర

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** ఇటీవల వెలువడిన ఈఏపీసెట్ 2024 ఫలితాలలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్ ఫలితాలలో 1000లోపు ర్యాంకులు ఇద్దరు సాధించి నంద్యాల జిల్లాలో అరుదైన రికార్డు సృష్టించారని రావూస్ కళాశాలల చైర్మన్ అప్పారావు, డైరెక్టర్ మోనిచంద్రలు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అగ్రికల్చర్ విభాగంలో నందకిషోర్ 652ర్యాంకు, ఇంజనీరింగ్ విభాగంలో బి.వి.కార్తికేయశర్మ 789 ర్యాంకు సాధించి రావూస్ కళాశాలకు తిరుగులేని విజయాన్ని అందించారని చైర్మన్ తెలిపారు. అగ్రికల్చర్ విభాగంలో 652 ర్యాంకుతో చందన 2374ర్యాంకు, అనూష 8123ర్యాంకు, జమాల్ బీ 9262 ర్యాంకు, రజియ బేగం 10072ర్యాంకులతో పాటు 15వేల లోపు ర్యాంకులు 14మంది సాధించారని తెలిపారు. అలాగే ఇంజనీరింగ్ విభాగంలో కార్తికేయ శర్మ 789వ ర్యాంకుతో పాటు, సౌజన్య 4844 ర్యాంకు, సత్యమహేశ్వరి 5499, శ్రీరంగ భరత్ 5828, శ్రావణి 5958,సుకేషిని 7891, కిషోర్‌వన్ 9433, శ్రావ్య 10249వ ర్యాంకుతో పాటు 15వేల లోపు 14మంది 20వేల లోపు 22మంది సాధించారని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో 100శాతం



ఈఏపీసెట్‌లో విజయం సాధించిన విద్యార్థులతో అప్పారావు, మోనిచంద్రలు

ఉత్తీర్ణత సాధించారన్నారు. కళాశాల ప్రారంభం నుంచి ఎంపీసీ విద్యార్థులకు జెఈఈ, అత్యున్నత కోచింగ్ ఇస్తున్నామని, బైపిసి విద్యార్థులకు నీట్ కోచింగ్ ఇస్తూ ప్రతివారం పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపపారు. ఇంతటి ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, తల్లిదండ్రులను అధ్యాపకులను కళాశాల చైర్మన్, డైరెక్టర్ అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుంకయ్య, జగదీష్‌రావు, సంగమేశ్వరయ్య, నారాయణ స్వామిలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో తక్కువ కూరగాయలతో వంటలు

★ **30 మంది పిల్లలకు అరకొర వంటలు**




నెరణికి తాండలో ఆర్‌డిటి భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడి కేంద్రం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలంలోని నెరణికి తాండ అంగన్‌వాడి కేంద్రంలో 3 నుండి 5 సంవత్సరాల 30 మంది పిల్లలు ఉన్నప్పటికి తక్కువ కూరగాయాలతో ఆరకొర వంటలను వండుతున్నారని ఆగ్రామ పిల్లల తల్లిదండ్రులు ఆరోపించారు.కొన్ని టమోట,మిరప కూరగాయాలను వేసి రుచి సుచి లేని వంటలను వండి పిల్లలకు పెడుతున్నారన్నారు.ఆ బోజనం చేయలేక పిల్లలు



30 మంది పిల్లలకు వినియోగించిన కూరలు గాయాలు ఇవే

ఇండ్లకు వస్తున్నారన్నారు. కేంద్రానికి వచ్చిన సరుకులను మిగిలించు కుంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధి కారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్‌వాడి కేంద్రానికి స్వంత భవనం లేదు ఆర్‌టిడి స్వచ్ఛం ద సంస్థ భవనంలో కోనసాగుతుందని చెప్పారు.పై విషయాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శిభారాణి వివరణ కొరగా విచారిస్తామన్నారు.అంగన్‌వాడి వర్కర్ లలితాబాయ్‌ని వివరణ కోరాగా సరకమంగా కూరగాయాలతో వంటలు వండుతున్నామని గిట్టని వారు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు.

# తెలుగు తమ్ముళ్ల సంబరాలు



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

**దేవనకొండ మేజర్ న్యూస్ :** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు బుదవారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో దేవనకొండ మండల తెలుగు తమ్ముళ్లు స్థానిక టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్‌తో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నాల్గవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో బిసిల అభ్యుతకు కృషి చేయడంతోనే ఆయనకు రాష్ట్ర ప్రజలు ఈ అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు.ఇక నుండి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు కట్టుబడి పాలన సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లయ్య, మలకన్న, బండ్లయ్య, టౌన్ ప్రెసిడెంట్ మస్తాన్, పొట్లపాడు వెంకటేశ్, ఉచ్చీరప్ప, రాజశేఖర్ గౌడ్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులకు కోళ్ళు పంచిన దృశ్యం

గడిగరేవుల గ్రామంలో

# ఇంటింటికి కోడి

**గడివేముల, మేజర్‌న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల లో రాష్ట్రంలో టీడీపీ పార్టి భారీ విజయాన్ని అందుకొని పాణ్యం నియోజకవర్గంలో ఎమ్మెల్యే గౌరుచరితమ్మ ఉమ్మడి జిల్లాలో అత్యధిక మెజారిటీతో గెలిచిన సందర్భంగా బుధవారం నాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం సందర్భంగా గడిగరేవుల గ్రామంలో తెలుగుదేశం పార్టి టీడీపీ అధ్యక్షులు కంది శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇంటింటికి కోళ్లను పంచి సంబరాలు చేసుకున్నారు. గ్రామంలో ప్రతి గడప, ప్రతి ఇంటి వద్ద కోళ్ళను పంచి ఒక పండుగ లాగా జరుపుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డే జమ్మాలు, పూల శ్రీనివాసులు చాకలి నాగరాజు, తలారి రవి, మిద్దె రామ గోపాల్, జి.ఎన్.ఆర్. కిట్టు, కంది సుధాకర్, కంది నవీన్‌లు పాల్గొన్నారు.

# కర్నూలులో ప్రభుత్వ ఉద్యోగుల సంబరాలు



బాణసంచ కాలుస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేయడంతో కర్నూలులో ప్రభుత్వ ఉద్యోగులు బుధవారం సంబరాలు చేసుకున్నారు. కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ఏపీ ఎన్జీవో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బాణసంచ కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వెంగళ్‌రెడ్డి, ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పట్ల నిరంకుశత్వంగా ప్రవర్తించినందున ఉద్యోగులు వైసీసీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారన్నారు. 5.50లక్షల పోస్టల్ ఓట్లతో వైసీపీపై ఉద్యోగులు కసి తీర్చుకున్నామన్నారు. గతంలో చంద్రబాబు ఉద్యోగులకు 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి ఉద్యోగుల గుండెల్లో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# టీడీపీ శ్రేణుల సంబరాలు



కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పార్టి శ్రేణులు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** టీడీపీ శ్రేణులు నారా చంద్రబాబునాయుడు, మంత్రుల ప్రమాణ స్వీకారం సందర్భంగా కోవెలకుంట్లలో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. టపాసులు పేలుస్తూ కేక్ కట్ చేశారు. కోవెలకుంట్లలోని పలు ప్రధాన కూడళ్ళలో జనసేన, టీడీపీ పార్టి వర్గాలు ఈ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జనసేన తరపున బలిజ సంఘం వారు కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. టీడీపీవర్గీయులు కూడా బనగానపల్లె ఎమ్మెల్యే బి.సి.జనార్ధనరెడ్డి మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో తమ నాయకుడికి మంత్రి పదవి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సంబరాలూ జరుపుకున్నారు. బి.సి.కి మంత్రి వర్గంలో చోటు కల్పించడం పట్ల పార్టి అధ్యక్షుడు చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు




ఎన్టీఆర్‌కు పాలాభిషేకం చేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

జోరు వానలో తెలుగుదేశం తమ్ముళ్లు

# ప్రమాణ స్వీకారం సంబరాలు

**ఆదోని, మేజర్ న్యూస్ :** భారతదేశ నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో సారి ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయు సందర్భంగా, ఆదోని టీడీపీ ఇంచార్జ్, ఆం.ప్ర. తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు మీనాక్షినాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, టీడీపీ జిల్లా నాయకులు భూపాల్ చౌదరి ఆదేశాల మేరకు, ఆదోని పట్టణంలో కి.శే. నందమూరి తారక రామారవు విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమం పూలమాలలు వేసిన రంగస్వామి నాయుడు, సిద్ధార్థ నాయుడు, ముజీబ్,సజ్జాద్, పట్టణ గ్రామీణ తెలుగుదేశం పార్టీ నాయకులు అధ్యక్షతన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు బాణసంచ చేసి సంబరాలు చేసుకున్నారు.



బాణ సంచ కాల్చి సంబరాలు నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

ఈ కార్యకర్తలు బాబు నాయుడు, శ్రీనివాసు చౌదరి, వలి, లింగన్న గౌడ్, కృష్ణ, హర్ష, శ్రీరాములు, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# పట్టణంలో లోపించిన పారిశుద్ధ్యం.. పొంచిన ఉన్న అనారోగ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వర్షాకాలం ప్రారంభకావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం లేకపోలేదు. దీనికి తోడు పట్టణంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో పట్టణమంతా ఎక్కడ చూసినా చెత్తే దర్శనమిస్తుంది. పొడి, తడి చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులు చెత్తతొట్టీలను ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారులు, ప్రధాన కూడళ్లు, ఆయా కాలనీల్లో ఈ తొట్టిలను ఏర్పాటు చేసి ఉదయం , సాయంత్రం ఆ చెత్తను తీసుకెళ్లె వారు. అయితే గత వారం రోజులుగా ఎక్కడి చెత్త అక్కడే ఉంది. మున్సిపల్ కార్మికులు ఏమైనా సమ్మెలో ఉన్నారా అనే అనుమానం ప్రజలకు వచ్చేవిధంగా చెత్తతొట్టీల వద్ద చెత్తపోరుకపోయింది. ఇంటి వద్దకు వచ్చి ప్రతి రోజు చెత్తను సేకరించే కార్మికులు కూడా గత పదిరోజులుగా జాడేలేరంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమై రోజు చినుకులు పడుతుండడంతో పేరుకపోయిన చెత్తకు తోడు వర్షపునీరు చేరడంతో దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెత్తను తొలగించకపోవడంతో కుక్కలు, పందులు, ఆవులు లాంటివి చెత్త వద్దకు చేరుకోవడంతో పారిశుద్ధ్యం మరింత లోపించి దోమలు ప్రబలి వ్యాధుల భారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వర్షాకాలం అంటేనే సీజనల్ వ్యాధుల బెడద ఉంటుంది. దీనికి తోడు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పారిశుద్ధ్యం లోపించడంతో డెంగ్యు, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాల భారినపడే ప్రమాదం ఉందని ప్రజలు బెంబేలెత్తుతున్నారు. నగర పంచాయతీ నుంచి మున్సిపల్‌గా అప్‌గ్రేడ్ చెందిన ఆత్మకూరు మున్సిపాలిటి పట్టణ పరిశుభ్రతలో ఎందుకు వెనుకబడిందో అర్థం కావడం లేదని, దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఉదయం, సాయంత్రం మున్సిపల్ కార్మికులు విధులకు హాజరవుతున్నారా లేదా, హాజరైతే ఏమిచేస్తున్నారో అధికారులకే తెలియాలని, పేరుకపోయిన చెత్త కార్మికులకు , అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎంతో మంది మున్సిపల్ కార్మికులు, అధికారులు విధులకు హాజరవుతున్నా చెత్తను ఎందుకు ఎత్తడం లేదో వారికే తెలియాలి అని, కాలయాపనతో, కబుర్లతో విధులు ముగించుకొని పోతున్నారా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం లోపించకుండా చూసుకోవడంతో పాటు దోమలు ప్రబల కుండా ఫాగ్ లాంటి చర్యలు తీసుకోవాల్సి ఉండగా అలాంటి చర్యలేవి పట్టణంలో కనిపించడం లేదంటు ప్రజలు చెబుతున్నారు. మున్సిపల్ అధికారులతో పాటు వైద్య, ఆరోగ్య శాఖకు చెందిన వారు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంది. జోరుగా కురుస్తున్న వర్షంతో మురుగు కాల్వలు నిండిపోయి అందులో ఉన్న మురుగు రోడ్డున పడుతుంది. కాల్వలను శుభ్రం చేయాల్సిన కార్మికులు నిర్లక్ష్యం చేయడంతో పట్టణంలో పారిశుద్ధ్యం పారిశుద్ధ్య లోపం తిష్టవేసింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పట్టణ పరిశుభ్రతపై దృష్టి సారించి రోగాల భారిన పడకుండా ప్రజలను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



పట్టణంలో పేరుకపోయిన చెత్త

## అత్యంత వైభవంగా దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** స్థానిక చాగలమర్రి పట్టణానికి సద్వీపంలో వెలిచిన హజరత్ దస్తగిరి స్వామి మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు బుధవారం స్థానిక పాత బస్టాండ్ లో ఉన్న దర్గా కమిటీ సభ్యులు అలాంసా గారి మౌలాలి ఇంటి నుండి దస్తగిరి స్వామికి గంధము తీసుకొని మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో పకీర్ల విన్యాసాలతో దర్గా వద్దకు గంధము తీసుకొని వెళ్లారు ఉరుసు సందర్భంగా శెట్టివీడు గ్రామ ప్రజల సహకారంతో అక్కడికి వచ్చిన భక్తులందరికీ రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఎంఎస్ సందర్భంగా 4వ ఎంపీటీసీ ఇంచార్జి జెట్టి నాగరాజు అలాం సాగర్ అని కొలిమి షరీఫ్ ఖాదర్ టైలర్ ప్రజలు పాల్గొన్నారు.



# DSC/TET తెలుగు సాహిత్యం నమూనా ప్రశ్నలు

1. ఆగమం అనగా
 - వర్ణాధిక్యం.
2. కర్మధారయానికి మరొక పేరు?
 - సమనాధికరణం.
3. క్లీబం అనగా
 - నపుంసక లింగం.
4. ఆచ్ఛికం అనగా
 - సంస్కృత సమేతరమైన భాష.
5. కారకం అనగా
 - విభక్తి.
6. పదాల సంక్షేప స్వరూపానికి ఏమని పేరు?
 - సమాసం.
7. సమర్థంబులకు పదంబులు ఏక పదంబగుటను ఏమంటారు?
 - సమాసం.
8. ఉత్తర పదార్థ ప్రాధాన్యం కల్గిన సమాసానికి ఏమని పేరు?
 - తత్పుర్ష సమాసం
9. తత్పురుష సమాసానికి ఏమని పేరు
 - వ్యధీకరణం.
10. 'అన్యపదార్థ ప్రాధాన్యం కల్గిన' సమాసము
 - బహువ్రీహి సమాసం.
11. ముక్కంటి ఏ సమాసం?
 - బహువ్రీహి సమాసం.
12. త్వార్థం అనగా
 - భావం.
13. వర్తమాన క్రియ వృత్తి అగు ధాతువులను చేరే ప్రత్యయం
 - లట్.
14. త్రిలింగ లక్షణ శేషమని దేనికి పేరు?
 - ప్రౌఢ వ్యాకరణం.
15. ప్రౌఢ వ్యాకర్త ఆంధ్రభాషకు చెప్పిన వర్ణాలెన్ని
 - 55.
16. వాక్య పరిచ్ఛేదాన్ని పేర్కొన్న వ్యాకర్త
 - ప్రౌఢ వ్యాకర్త.
17. ఆంధ్రభాషకు వర్ణములు ఎన్ని?
 -56

28. కరణం అనగా?
 - ధ్వనిని ఉచ్చరించటాన్ని కరణం అంటారు.
29. కంఠోష్ట్యాలు అని వేటినంటారు?
 - ఒ, ఓ, ఔ.
30. ద్రుత ప్రకృతికాలు కాని వాటిని ఏమంటారు?
 - కళలు.
31. పురుషవాచకాలైన నామ సర్వనామాలు వాని విశేషణాలను ఏమంటారు?
 - మహద్వాచకం.
32. భూత, భవిష్య ద్వర్తమాన కాలాలను తెలపక క్రియా ధర్మమాత్రం తెలుపు క్రియకు ఏమని పేరు?
 - తద్ధర్మార్థకం.
33. విద్యుల్లతలోని సంధి
 - పరసవర్ణ సంధి.
34. తుది వర్ణమునకు ముందున్న వర్ణాన్ని ఏమంటారు?
 - ఉపధ
35. అఆ, ఉఊ, ఒఓ, లు గూడిన చజలు ఏమంటారు?
 - దంత్యాలు.

47. ఆంధ్రవాఙ్మయంలో వెలువడిన తొలి గ్రంథం ఏది?
 - ఆంధ్ర మహాభారతం.
48. 'విశ్వశ్రేయః కావ్యం' అని ఏ గ్రంథంలో ఉంది?
 - ఆంధ్రశబ్ద చింతామణి.
49. నన్నయకు పూర్వం వచ్చిన మహా భారతం ఏది?
 - గదా యుద్ధం.
50. ఆంధ్రశబ్ద చింతామణి వాఖ్యానం రచించినదెవరు?
 - ఆహోబలపండితుడు.
51. నన్నయను ప్రథమాచార్యునిగా పేర్కొన్నదెవరు?
 - ఆహోబలపతి
52. తెలుగులో సద్యోయౌవనంలో పుట్టిన రచన ఏది?
 - ఆంధ్ర మహాభారతం
53. నన్నయ భారతంలోని వచనం ఏ లక్షణాన్ని కలిగి వుంది?
 - వృత్తసంధి
54. కథానువాద పద్ధతికి తెలుగులో మార్గదర్శకుడు ఎవరు?
 - నన్నయ.

| No. | Rasa | | Sthāyi-bhāva | |
|---|---|---|---|---|
| 1. | Shringāra (शृङ्गार) | Passion | Rati (रति) | Love |
| 2. | Hāsya (हास्य) | Comedy | Hāsa (हास) | Jest |
| 3. | Karunā (करुणा) | Compassion | Shoka (शोक) | Sorrow |
| 4. | Raudra (रौद्र) | Fury | Krodha (क्रोध) | Anger |
| 5. | Veera (वीर) | Heroism | Utsāha (उत्साह) | Willpower |
| 6. | Bhayānaka (भयानक) | Horror | Bhaya (भय) | Fear |
| 7. | Bibhatsa (बीभत्स) | Revulsion | Jugupsā (जुगुप्सा) | Disgust |
| 8. | Adbhuta (अद्भुत) | Amazement | Vismaya (विस्मय) | Astonishment |

65. 'వ్యాస భారతం- నన్నయ పరిష్కారం' విమర్శ గ్రంథం కర్త
 - జొన్నలగడ్డ మృత్యుంజయ రావు.
66. 'నన్నయ అక్షర రమ్యత' విమర్శ గ్రంథం రాసిందెవరు?
 - వి.వి.ఎల్ నరసింహారావు
67. ఆది కావ్యమని ప్రసిద్ధి గాంచినది ఏది?
 - రామాయణం
68. 'పురాణం పంచలక్షణమ్' అన్నదెవరు?
 - అమరసింహుడు
69. పురాణం పంచ లక్షణాలు ఏవి?
 - సర్గ, ప్రతిసర్గ, వంశం, మన్వంతరం, వంశానుచరితం.
70. తెలుగుసాహిత్యంలో వెలువడిన మొట్టమొదటి పురాణం ఏది?
 - బసవ పురాణం
71. తెలుగులో అనువదింపబడిన ప్రథమ పురాణం ఏది?
 - మార్కెండేయ పురాణం
72. మారన మార్కెండేయ పురాణం ఎవరికి అంకితం ఇవ్వబడింది?
 - గన్నయామత్యునికి
73. మార్కండేయపు పురాణాన్ని వచనంలో రాసిందెవరు
 - కల్లూరి వేంకట సుబ్రమణ్య దీక్షితులు
74. నన్నయ మహాభారతం ఏ వృత్తంలో పారంభించాడు?
 - శార్దుల వృత్తంలో
75. నన్నయ ఆంధ్రీకరణ విధానం ఎట్టిది?
 - కథానువాదపద్ధతి, స్వతంత్రానువాద పద్ధతి
76. నన్నయ రచనలో ఏ పదాలు ఎక్కువగా కనిపిస్తాయి?
 -సంస్కృత పదాలు
77. 'నందంపూడి' శాసన రచయిత ఎవరు?
 - నన్నయ
78. ప్రసన్న కథా కవితార్థయుక్తి పై విమర్శ గ్రంథం రాసిందెవరు
 - విశ్వనాథ సత్యనారాయణ
79. శబ్దాలంకారాలు ప్రయోగించడం ద్వారా నన్నయ దేనిని సాధించాడు

# రాష్ట్రంలో టిడిపి విజయం చారిత్రాత్మకం

నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్
చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని ఎల్ఈడి స్క్రీన్‌ల ద్వారా వీక్షించిన టిడిపి నాయకులు కార్యకర్తలు



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సాధించిన విజయంచారిత్రాత్మకమని టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. బుధవారం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు తిలకించేందుకు మండల పరిధిలోని హుస్సేనాపురం గ్రామంలో నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా చంద్రబాబు తో పాటు మంత్రులు చేసిన ప్రమాణస్వీకారాన్ని టిడిపి నాయకులు వీక్షించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రావడానికి టిడిపి నాయకులు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పని చేశారని రాష్ట్ర ప్రజలు కూడా టిడిపి వెంట ఉన్నామని తమ ఓటు ద్వారా తెలియజేశారని ఇంత పెద్ద ఎత్తున మెజార్టీ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తాడని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాడని అన్నారు. అనంతరం టిడిపి నాయకులు మల్లెల రాజశేఖర్ పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకుడు మహబూబ్ బాషా పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా సంబరాలు



కేక్ కట్ చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం సందర్భంగా చాగలమరిలో చక్రపాణి సినిమా హాల్ నందు ప్రజలకు అందుబాటులో ఉండేలా లైవ్ షో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అక్కడ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజల సమక్షంలో భాష బీసీ సెల్ ఫోక్ పర్సన్ సల్లా నాగరాజు ఆధ్వర్యంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్సర్ భాష కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో అరాచక పాలనకు చెమరగీతం పట్టి, ప్రజా ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, తెలుగుదేశం ప్రభుత్వం కక్ష కార్యన్యాలకు కోసం కాకుండా, ప్రజల శ్రేయస్సు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి,కామిశెట్టి రమేష్, మహబూబ్ భాష, ఓబులేసు టైలర్ భాష, రఫీయుదిన్, చోటు,నరేంద్ర, అబ్దుల్ ఖాదర్, షరీఫ్ కింగ్ హుస్సేన్, వెంకటయ్య,నాగార్జున మోహన్, చిన్నికృష్ణ, రంగనాయకులు, జోసెఫ్, ప్రకాష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటెద్దు బండ పోటీలు ప్రారంభం



ప్రారంభిస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** హజరత్ కట్టమీద దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం సందర్భంగా ఒంటి ఎద్దు బండ పోటీలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షు డు ఎంఎస్ అన్సర్ భాష దర్గా కమిటీ సభ్యులు నాలుగవ ఎంపీటీసీ ఇన్చార్జి జెట్టి నాగరాజులు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ వండేద్దు బండ పోటీలకు 22 జతలు పాల్గొంటున్నాయని ఈ పోటీల్లో గెలుపొందిన వృషభమునకు మొదటి బహుమతి పదివేల రూపాయలు జెట్టి నాగరాజు రెండవ బహుమతి చిన్న రాముడు యాదవ్ ఎనిమిది వేల రూపాయలు మూడో బహుమతి హుస్సేన్ వల్లి 6000 నాలుగో బహుమతి మహబూబ్ భాష నాలుగవ బహుమతి 4000 ఐదవ బహుమతి ముళ్ళ జమాల్ భాష 3000 ఆరవ బహుమతి అబ్దుల్ 2500 ఏడో బహుమతి కే.రఫీ 2000 ఉర్సు కమిటీ సభ్యులు 1000 8వ బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

## స్టార్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** స్టార్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ ఫెడరేషన్ కార్యదర్శి, మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ సభ్యురాలు ఎరుకలి రాజేశ్వరమ్మ పాల్గొని మాట్లాడుతూ 6 సంవత్సరాల వయస్సు నుంచి 14 సంవత్సరాల వయసు పిల్లలు ప్రమాదకరమైన పనుల లోయజమానులు పెట్టుకుంటే నేరమని అన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని ప్రభుత్వ పాఠశాలకుపంపించి మంచి ప్రయోజకులుగా తయారయ్యే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని, భారతదేశ భవిష్యత్తుకు పునాదులు వేసే విధంగా బాలలను చదివించాలని ఆమె తల్లిదండ్రులను కోరారు. బాల కార్మికులుగా మార్చకూడదని అలా మార్చిన యెడల వారి పైన చట్టపరమైన వంటి శిక్షలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ సొసైటీ కార్యదర్శి గడ్డం సుబ్బరాయుడు సిబ్బంది ఎమ్ఐ. రాజు, ఓ. సంపత్ కుమార్, నాగలక్ష్మి, లక్ష్మీదేవి, సౌజన్య విద్యార్థులు పాల్గొన్నారు.




విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు

# పంపిణీకి సిద్ధం

ఎంఈఓ ఓంకార్ యాదవ్

**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ :**

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడానికి పాఠశాలలో సిద్ధంగా ఉన్నా యని ఎంఈఓ ఓంకార్ యాదవ్ బుధవారం అన్నారు. వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు రాష్ట్ర వ్యాప్తంగా గురువారం తో ప్రారంభం కానున్నాయి. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లోని స్టాక్ పాయింట్ నుంచి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ బ్యాగులు బెల్టులు షూలు విద్యార్థులకు అందుబాటులో ఉంచామని విద్యార్థులందరూ నేడు పాఠశాలలకు వెళ్లవలసిందిగా తెలియజేశారు. విద్యార్థులకు ఆయా పాఠశాలలో వాటిని అందజేస్తారని తెలిపారు.

# విద్య జీవితానికి వెలుగునిస్తుంది



సభలో మాట్లాడుతున్న సూపర్వైజర్

**ఉయ్యాలవాడ , మేజర్ న్యూస్ :** క్రమశిక్షణతో కూడిన విద్య జీవితానికి వెలుగునిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ దీప్తి అన్నారు. హరివరంలోని అంగన్వాడి కేంద్రంలో బాలసభ కార్యక్రమాన్ని బడి ఈడు పిల్లలతో కలిసి బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11 నుండి 18 సంవత్సరాల వయసుగల బాల,బాలికలందరూ తప్పని సరిగా బడిలో ఉండాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాల బాలికలు అందరికీ పౌష్టికాహారంతో పాటు చక్కని విద్య కూడా అందిస్తున్నామన్నారు. అలాగే బాల్యవివాహాలు ఎక్కడ జరిగిన తమకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నరసమ్మ, లక్ష్మీదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడే మోగనున్న బడి గంటలు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** వేసవి సెలవులు ముగియడంతో నెల13వ తేదినుండి అనగా గురువారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగ పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. అయితే పెద్దకడుబూరు మండలంలో మొత్తం 43పాఠశాలలు ఉన్నాయి. అందులో ప్రాథిమిక.28. ప్రాథమికోన్నత.7. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు.8.మోడల్. కెజిబిజివి. పాఠశాలలో కూడానేటి నుంచి బడిగంటలు మోగనున్నాయి. అన్ని పాఠశాలల్లో మొత్తం విద్యార్థులు సంఖ్య 10.000వేలుఉండగా.అలాగే అన్ని పాఠశాలలకు గాను 40.000వేలు పాఠ్య పుస్తకాలుకూడా మంజూరు అయ్యాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిల్వ..



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలో బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు భారీవర్షం కురవడంతో పంట పొల్లాలోను నీరు నిలిచి పోయాయి. అలాగే వర్షపు నీరు రోడ్లపై ప్రవహించాయి. మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో మండల ప్రజా పరిషత్ మైయిన్ ప్రాథమిక పాఠశాల ముందు ఉన్న డ్రైనేజీ కాల్వలో పెద్ద ఎత్తున చెత్త చెదారం ప్లాస్టిక్ గ్లాసులు. కవర్లతోనిండి పోవడంతో మురుగు బ్లాక్ అయి నీరంతా పాఠశాల ఆవరణలోకి చేరి నీటి కుంటగా మారిందని పాఠశాల విద్యార్థులు. వారి తల్లి దండ్రులు. ఉపాధ్యాయులు. గ్రామస్తులు వాపోతు న్నారు. ఇప్పటికైనా స్థానిక గ్రామ సర్పంచ్. పంచాయతీ కార్యదర్శి జోక్యం చేసుకుని పాఠశాల ముందు ఉన్న మురుగు కాలువలో పేరుకొని పోయిన చెత్త చెదారాన్ని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు. పాఠశాల విద్యార్థులు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# ఉప్పు నమూనాలు సేకరణ



గ్రామాలలో ఉప్పు నమూనాలను సేకరిస్తున్న వైద్య సిబ్బంది

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న కిరాణా షాపులలో ఉప్పు నమూనాలను సేకరిస్తున్న ట్లు మండల వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఆసు పత్రిలో ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలు కల్తీ రకాల ఉప్పు తిని రోగాల బారిన పడుతున్నారని ప్రజలు తినే ఉప్పులో అయోడిన్ కలిగిన ఉప్పుని వాడాలని అయోడిన్ శాతం కలిగిన ఉప్పు ఎన్ని దుకాణాల్లో అమ్ముతున్నారో ప్రతి గ్రామంలో ఉన్న దుకాణాలను పరిశీలించి అక్కడ అమ్ముతున్న ఉప్పు నమూనాలను సేకరిస్తున్నామని ఆయన తెలిపారు. వీటిని ల్యాబలకు పంపించి ఎంత శాతం అయోడిన్ ఉన్నదో పరీక్షించి నివేదికలను తమకు పంపిస్తారని ఆయన తెలిపారు. నాసిరకం ఉప్పు వాడకం వల్ల కీళ్లు కండరాల, ప్రోటీన్స్ కోల్పోవడం జరుగుతుందన్నారు. కల్తీ రకాల ఉప్పు తినడం వల్ల అనేక వ్యాధులు సంభవిస్తాయని అందుకే అయోడిన్ కలిగిన ఉప్పును మాత్రమే వాడాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి సేకరించిన ఉప్పు నమూనాలను జిల్లా కేంద్రంలోని ల్యాబ్ లకు పంపించడం జరుగుతుందని ఆయన వివరించారు.

# పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:**

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరము కేంద్రప్రభుత్వం ద్వారా అందించే పద్మ అవార్డులను 2025వ సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వంపద్మ పురస్కారాలకు అంతర్జాతీయ క్రీడలలో అత్యున్నత ప్రతిభా పాటవాలనుప్రదర్శించిన నంద్యాల జిల్లాలోని అర్హత గల క్రీడాకారులందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రాజు తెలిపారు. దరఖాస్తు వివరాలను www.padmaawards.gov.in వెబ్సైట్లో ఉన్నాయని ఈ వెబ్సైట్లోక్రీడాకారులు వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకొని ఆ పత్రాలను వర్డ్, పిడిఎఫ్ ఫార్మెట్లలో incentives.schemes@gmail.com sportsinap@gmail.com, పంపించాలని తెలిపారు.

# మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన బీసీ జనార్ధన్‌రెడ్డి

- కష్టానికి తగిన ప్రతిఫలం అందుకున్న బీసీ
- బనగానపల్లె నియోజకవర్గంలో అంబరాన్నంటిన సంబరాలు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి బుధవారంనాడు ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. బీసీ జనార్ధన్ రెడ్డి 2014లో రాజకీయ అరగేట్రం చేసి ఆ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా మంచి మెజార్టీతో గెలుపొందారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. నియోజకవర్గంలో ఓ మంచి పేరు సంపాదించుకున్న ఆయన 2019 ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. తాను ఓడిపోయినా తనను నమ్ముకున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తన వెన్నంటే ఉండి ప్రతి కార్యకర్తకు అండగా నిలవాల్సి వచ్చింది. నాటి వైకాపా పాలనలో ఎన్నో కష్టాలను



ప్రమాణస్వీకారం చేస్తున్న బీసీ జనార్ధన్ రెడ్డి

ఎదుర్కోవడంతోపాటు వారి అనుచరుల మీద దాడులు, కేసులు ఎన్ని ఉన్నా తాను మాత్రం కార్యకర్తలకు అండగా నిలిచారు. ఈయనను జైలుకు కూడా పంపిచడం జరిగింది. అయితే బీసీ జనార్ధన్ రెడ్డి మీద ఎంతో నమ్మకంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒంగోలు, నెల్లూరు పార్లమెంట్లకు ఇంచార్జిగా నియమించడం జరిగింది. తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన చంద్రబాబునాయుడికి చెడ్డపేరు తీసుకురాకుండా ప్రతిపక్షంలోనే ఉంటూ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతి క్షణం స్పందిస్తూ అటు ప్రజలకు ఎంతో మేలు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి బనగానపల్లె ప్రజలు ఆయనను ఆదరించారు. గతంలో కంటే ఎక్కువ మెజార్టీ ఇచ్చి వారి గెలుపుకు కృషి చేశారు. అయితే బీసీ జనార్ధన్ రెడ్డి సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారికి మంత్రి పదవి కట్టబెట్టడం జరిగింది. బీసీ మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో బనగానపల్లె నియోజకవర్గం ప్రతి గ్రామంలో పట్టణాల్లో తెలుగు తమ్ముళ్ల ఆనందానికి అవధులు లేవు బాణాసంచాలు కాల్చు, కేక్ కట్ చేస్తూ శాంతియుత ర్యాలీలు నిర్వహించి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి శుభాకాంక్షలను తెలియజేశారు.

కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం

**బండి ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి శాసనసభ పక్ష నేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు ఆనందోత్సవంతో కేరింతలు వేస్తూ బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. అందులో భాగంగానే మండల పరిధిలోని పెద్దదేవలాపురం గ్రామంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు గ్రామంలోని దేవాలయాల నందు దేవతామూర్తులకు కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ్యాంధ్ర రథసారథిగా అనుభవజ్ఞులు, దర్శనీకులు, విజన్ ఉన్నటువంటి వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు మరోమారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా ఆయన అడుగుజాడల్లో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో కొనసాగాలని ఆంధ్ర రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది రాష్ట్ర ప్రజలందరు ఆర్థిక, సామాజిక, న్యాయపరమైన అవకాశాలను



ఆనందోత్సవంలో తెదేపా నాయకులు, జనసేన కార్యకర్తలు

సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఇందుకుగాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయురారోగ్యాలు కల్పించాలని దేవున్ని మనస్ఫూర్తిగా కోరామని వారు తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్రం దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చగలిగే విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్కడేనని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దినేని పెద్దన్న, తెదేపా నాయకులు క్రిష్ణారెడ్డి, రామలింగం, కార్యకర్తలు పుల్లయ్య, ఎల్లాలు, జనసేన కార్యకర్తలు జయదేవ దత్తా, వెంకటరమణ, పెద్దస్వామి, శ్రీకాంత్, జయన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారంకు హాజరైన జిల్లా ఎమ్మెల్యేలు



ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం కృష్ణాజిల్లా గన్నవరం కేసరపల్లి ఐటీ పార్కు వద్ద ప్రమాణస్వీకారం చేశారు. కర్నూలు జిల్లా నంచి టీజీ భరత్‌మంత్రిగా ప్రమాణకారం చేశారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కర్నూలు జిల్లా నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు కేఈ శ్యామ్‌బాబు, బొగ్గుల దస్తగిఇ, బీవీ జయనాగేశ్వరెడ్డి, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిలు కె.మీనాక్షినాయుడు(ఆదోని), ఎన్.రాఘవేంద్రరెడ్డి (మంత్రాలయం), వీరభద్రగౌడ్(ఆలూరు), కోడుమూరు నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డిలు హాజరయ్యారు.

సీఎం ప్రమాణ స్వీకారం తిలకించిన

# కలెక్టర్, అధికారులు



ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నారా చంద్రబాబు నాయుడు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారాన్ని నంద్యాల మున్సిపల్ టౌన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డితో పాటు అధికారులు తిలకించారు. బుధవారం కృష్ణాజిల్లా గన్నవరం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీఎం నరేంద్రమోడీ, రాష్ట్ర గవర్నర్ నజీర్ సమక్షంలో ఏపీ సీఎంతో పాటు రాష్ట్ర మంక్షతులుగా ప్రమాణం స్వీకారం చేశారు. నంద్యాల పట్టణ ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిలు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.



టౌన్‌హాల్‌లో ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా తిలకిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, అధికారులు

కిడ్నీ సమస్య ఉందని వెళ్తే..

# బయటపడిన రక్త క్యాన్సర్

- గుర్తించిన కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు
- సత్వర చికిత్సతో రోగి ప్రాణాలు కాపాడిన వైనం

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** కిడ్నీ సమస్య ఉందని వెళితే.. రక్త క్యాన్సర్ బయటపడింది. పది లక్షల మందిలో ఒక్కరికి వచ్చే అత్యంత అరుదైన వాస్క్యులర్ లిమిటెడ్ అమైలోయిడోసిస్‌ను కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు గుర్తించారు. సత్వర చికిత్సతో రోగి ప్రాణాలు కాపాడారు. ఆలూరు ప్రాంతానికి చెందిన గోవిందప్పకు ఊపిరి అందకపోవడంతో కర్నూలు కిమ్స్ ఆసుపత్రికి తీసుకవచ్చారు. అక్కడ గోవిందప్పకు పరీక్షలు నిర్వహించిన ఆసుపత్రి కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన డాక్టర్ కె.అనంతరావు రోగికి అరుదైన వాస్క్యులర్ లిమిటెడ్ అమైలోయిడోసిస్ రక్తక్యాన్సర్ ఉందని గుర్తించారు. ఈ క్యాన్సర్ వల్ల రోగి గుండె, మూత్రపిండాలు పాడవ్వడం ప్రారంభమైంది. వెంటనే రోగికి చికిత్స అందించడంతో గోవిందప్ప కోలుకున్నాడు. కర్నూలు కిమ్స్ హాస్పిటలో అరుదైన వ్యాధులకు అత్యాధునిక సదుపాయాలతో చికిత్స అందించడం జరుగుతుందన్నారు.



డాక్టర్ కె.అనంతరావు

# రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి



కేసరపల్లిలో ప్రమాణస్వీకారానికి వెళ్ళిన ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** నేటి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, ఎంతో అనుభవం ఉన్న నారా చంద్రబాబునాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకోవడం ఎవ్వరితరం కాదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ, బుధవారం విజయవాడలోని, కేసరపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి తన అనుచరులతో కలిసి కలిసివెళ్ళారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రి పదవి దక్కిన బనగానపల్లె ఎమ్మెల్యే బీసి.జనార్ధన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్ ఉన్నారు.

# కురువ సవితమ్మకు మంత్రి ఇవ్వడం హర్షణీయం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే సవితమ్మకు మంత్రి పదవి ఇవ్వడం హర్షణీయమని కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్యక్షుడు పత్తికొండ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎంకె.రంగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వరు, పెద్దపాడు ధనుంజయ, జిల్లా కోశాధికారి కెసి.నాగన్నలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్రటలో కురువలకు నామినేటెడ్‌పదవుల్లో అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. పార్టీ అధికారంలోకి రావడానికి అత్యధికంగా, నమ్మకంగా కృషి చేసిన కులం ఏదైనా ఉందా అంటే అది కురువ కులమని వారు పేర్కొన్నారు. మా కష్టానికి ఫలితంగా నామినేటెడ్ పదవుల్లో కురువలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు.



మంత్రి కురువ సవితమ్మ